విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 10, డిసెంబర్ 2024

యువతిని కాపాడిన పోలీసులు

లోన్ యాప్స్ ఏ కారణం అని తెలిపిన యువతి..

విశాలాంధ్ర - శ్రీశైలం : శ్రీశైలంలోని శిఖరం సమీపనగల ఫారెస్ట్ ఫినిషింగ్ గోడ నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన గుంటూరు జిల్లా తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన బుర్రి వెన్నెలను శ్రీశైలం పోలీసులు ఆదివారం రాత్రి అంతా గాలించి సోమవారం ఉదయం మళ్లీ అడవిలో గాలింపు చేపట్టి అతి కష్టం మీద వెన్నెలను అడవి నుండి బయటకు తీసుకొని వచ్చి ఆమె కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చి అప్పగించడం జరిగిందని సీఐ ప్రసాదరావు తెలిపాడు వివరాల్లోకి వెళితే వెన్నెల తల్లి ఆరోగ్యం బాగాలేని కారణం చేత లోన్ యాప్ ద్వారా 15000 లోన్ తీసుకొని తీసుకున్న మొత్తానికి5 రేట్లు ఎక్కువ కట్టిన కూడా ఇంకా డబ్బులు కట్టాలని లేకపోతే ఆమె వ్యక్తిగత ఫోటోలు వీడియోలు ఆన్లైన్లో అప్లోడ్ చేస్తామని బెదిరించడం వలన వాళ్ల వేధింపులు భరాయించలేక చనిపోవాలని ఉద్దేశంతో శ్రీశైలం వచ్చి శిఖరం వద్ద గోడ నుంచి దూకటం జరిగిందని సమాచారం అందుకున్న పోలీసులు రాత్రంతా వెతికి సోమవారం ఉదయం అడవి నుంచి బయటకు తీసుకొచ్చి ఆస్పత్రిలో చికిత్స అందించారని లోన్ యాప్స్ మరియు సైబర్ నేరాల దృష్ట జాగ్రత్తగా ఉండాలని వెన్నెల తెలిపింది వెన్నెల తల్లిదండ్రులు శ్రీశైలం పోలీస్ వాళ్లకి, నంద్యాల జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

బోధనకు దూరం చేయడంలో ఆంతర్యం ఏమిటి..?

ఎస్టీయూ రాష్ట్ర కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : పరీక్షల సమయంలో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడంలో ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో స్పష్టం చేయాలని ఎస్టియు రాష్ట్ర కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్ ప్రశ్నించారు. సభ్యత్వ నమోదు స్వీకరణలో భాగంగా నంద్యాల జిల్లా రుద్రవరంలో ఎస్టీయు రాష్ట్ర బైలా కమిటీ కన్వీనర్ చంద్రశేఖర్, జిల్లా బాధ్యులు ప్రసాద్, అమీర్ ల బృందం వివిధ పాఠశాలలు సందర్శించి సభ్యత్వాలను స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి యం.అజాంబేగ్, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ పదవీ విరమణ, స్వచ్ఛంద పదవీ విరమణ, అనారోగ్యాల కారణంగా మరణించడం వలన ఏర్పడిన ఖాళీలతో ఉపాధ్యాయుల కొరత బోధనకు ఆటంకం కలిగిస్తుందని, 10 వ తరగతి పబ్లిక్ పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యామ్నాయ మార్గం చూడాల్సిన అవసరం అంతేగాక ఈ విద్యాసంవత్సరం డిఎస్సి నియామకం పూర్తయ్యే అవకాశం కూడా లేదని, అదే విధంగా మధ్యలో ఆగిపోయిన నాడు-నేడు పనులకు నిధులు విడుదల చేయాలని, రెండవ విడత నాడు-నెడు విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని, పారిశుధ్య కార్మికులకు పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య ఆధారంగా జీత భత్యాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కార్పొరేట్ చేతుల్లో కేంద్ర ప్రభుత్వం

విశాలాంధ్ర - కొత్తపల్లి : కార్పొరేట్ చేతుల్లో కేంద్ర ప్రభుత్వం కీలుబొమ్మలా పనిచేస్తూ పేద ప్రజలపై లక్షలాది కోట్ల రూపాయల అదనపు భారం పెట్టారని సిపిఐ మండల కార్యదర్శి కేత్.ం.వెంకట శివుడు యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేటర్‌లకు కొమ్ముకాస్తూ పేద ప్రజలపై అదనపు బారాలు మోపడం జరిగిందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అదాని సంస్థలకు మేలు జరిగే విధంగా నడుచు కుంటుంది అన్నారు. మన రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు చేసేందుకు అదాని 1750 కోట్లు లంచంగా ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలోయూనియన్ సభ్యులు భీమలింగం, బాలకృష్ణ, లింగమయ్య, మహేష్, శివన్న,తిక్కస్వామి, పుల్లయ్య నాయక్, అంజి,శివ, శివలింగం, వెంకట్ లింగం, గోవిందు, వెంకటేశ్వర్లు, నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జెండా కార్మికులకు అండ

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: ఏఐటీయూసీ జెండా కార్మికులకు అండగా ఉంటుందని ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ ఆఫీస్ కార్యాలయంలో ధర్నా నిర్వహించారు. కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతంను వెంటనే చెల్లించాలని, కార్మికులు వాడే పరికరాలు సరిగా లేనందున వాళ్లకు వెంటనే కొత్తవి తెప్పించి ఇవ్వాలని కోరారు. మున్సిపల్ కార్మికులు మరణించిన వారి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, అలాగే పిఎఫ్ , ఈ ఎస్ ఐ కార్మికులకు సక్రమంగా అమలు కావడం లేదు వెంటనే చర్య తీసుకుని కార్మికులకు న్యాయం చేయాలన్నారు. నంద్యాల పట్టణంలో జనాభా సంఖ్య అధికంగా పెరగడంతో పట్టణంలో కార్మికులు తక్కువగా ఉన్నారని పని భారం ఎక్కువై అనారోగ్యం పాలవుతున్నారన్నారు. వెంటనే కొత్తగా కార్మికులను తీసుకోవాలని కోరుతూ డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ , ఏఐఎస్ఎఫ్, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా సెక్రెటరీ ఓబులేష్, నంద్యాల టౌన్ సెక్రటరీ ప్రతాప్, అధ్యక్షుడు రంజిత్, ఉపాధ్యక్షుడు శివరాం, జాయింట్ సెక్రటరీ మస్తానయ్య మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కంప్యూటర్లు పంపిణీ చేసిన ఎన్ఎండి ఫయాజ్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ బి.కరీముల్లా అధ్యక్షతన నిర్వహించిన కంప్యూటర్ లా పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని విద్యార్థినిలకు కంప్యూటర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫయాజ్ మాట్లాడుతూ గతంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట ఇచ్చిన ప్రకారం ఈరోజు విద్యార్థులకు కంప్యూటర్ లు పంపిణీ చేయడం జరిగిందని, కావున విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని మంచి పేరు తెచ్చుకోవాలని పిల్లలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడిపి నంద్యాల పట్టణ అధ్యక్షులు మునియర్ ఖలీల్ అహ్మద్, ఇమాముల సంఘం అధ్యక్షుడు అంజాద్ భాష, టీడిపి నాయకులు మిద్దె ఉసేని, ఎబినేజర్ , కామిని మల్లికార్జున, ఇసుక చాంద్ ప్రభాకర్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా బట్టీలపై దాడి

విశాలాంధ్ర-అవుకు : మండలంలోని కొండమనాయన పల్లి గ్రామ పరిసర ప్రాంతాలలోని నాటు సారా బట్టీలపై సోమవారం దాడి చేసినట్లు బనగానపల్లి ఎక్సైజ్ సీఐ వర్ధమాదేవి తెలిపారు.కర్నూలు ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమీషనర్ అఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ హనుమంత రావు, నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు బనగానపల్లె ఎక్సైజ్ ఇన్సపెక్టర్ వర్ధన దేవి, ఏ.సి.ఎన్ఫోర్స్మెంట్ ఎక్సైజ్ ఇన్సపెక్టర్ కృష్ణ, కమలాకర్, మధుసుధన రెడ్డి, ప్రవీణ్ వారి సిబ్బందితో కలిసి అవుకు మండలంలోని గడ్డమేకల పల్లె గ్రామం లో విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడులలో దాదాపు 2 బట్టీలలో ఉన్న రెండు వేల రెండు వందల లీటర్ల బెల్లపు ఊట మరియు 30 లీటర్ల నాటు సారాయిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. నాటు సారాయి కలిగి ఉండిన, అమ్మిన, రవాణా చేసిన, చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నట్లు సిఐ వర్ధనాదేవి తెలిపారు.

అదానిని వెంటనే అరెస్టు చేయాలి

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : దేశంలో అదాని గ్రూపు కంపెనీల విద్యుత్తు ఒప్పందాలపై కుంభకోణాలను వెలికి తీసి అవినీతికి పాల్పడిన అతన్ని వెంటనే అరెస్టు చేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, నిత్యావసర ధరలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల బిగింపు మానుకోవాలని, నిరుద్యోగాన్ని నిర్మించాలని సిపిఐ జాతియ సమితి పిలుపు మేరకు డిమాండ్స్ డే సందర్భంగా గోస్పాడు మండల కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం గోస్పాడు ఎమ్మార్వో గౌస్ మొద్దిన్ కు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఇచ్చారు. అనంతరం గోస్పాడు గ్రామంలో విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న సిబ్బందిని సీపీఐ నాయకులు అడ్డుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శి జి హరినాథ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబాఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎస్ జిలాని భాష, గోస్పాడు గ్రామశాఖ సహాయ కార్యదర్శి మౌలబాష, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా నాయకుడు డి. గోకారి, నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబా ఫకృద్దీన్ మాట్లాడుతూ విద్యుత్ స్మార్ట్ మీటర్లను తొలగించాలని, కేంద్ర ప్రభుత్వ తొత్తుగా వ్యవహరిస్తున్న అదానిని అరెస్ట్ చేసేంతవరకు ఈ ఉద్యమాన్ని విరమించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

ఉద్రిక్తత నడుమ ఎన్నికలు వాయిదా

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని నగళ్ళపాడు గ్రామంలో పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం ఎన్నికలు ఉద్రిక్తతల మధ్య వాయిదా పడ్డాయి గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్లు జరగాల్సి ఉంది.అయితే గ్రామంలో ఇరువు వర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొ న్నాయి. దీంతో పోలీసులు భారీగా మోహరించారు.పాల సంఘం ఎన్నికల నేపథ్యంలో ఆళ్ళగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి సంఘటనా స్థలానికి రావడం, ఇరు వర్గాలు గుమిగూడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.పోలీసు అధికారులకు,మాజీ ఎమ్మెల్యేల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారి చంద్రరాయుడు ఎన్ని కలను వాయిదా వేశారు తదుపరి ఎన్నికల తేదీని త్వరలో ప్రకటిస్తామని ఆయన తెలియజేశారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఆళ్ళగడ్డ డిఎస్పి రవికుమార్ ఆధ్వర్యంలో సిఐలు కంబగిరి రాముడు,వంశీధర్,చిరంజీవి,ఎస్ఐలు రమేష్ రెడ్డి,వెంకటేష్ లు పోలీస్ ప్రత్యేక బలగాలతో బందోబస్తు పర్యవేక్షించారు.

రాంకో నుండి రైతులను కాపాడండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : రాంకో సిమెంట్ పరిశ్రమ నుండి వెలువడుతున్న దుమ్ము దులితోపాటు, పరిశ్రమలకి వచ్చిపోయే వాహనాల దుమ్ముతో సాగు చేసిన పంటలను కోల్పోయి నష్టపోతున్నామని కొలిమిగుండ్ల మండల రైతులు జిల్లా ఉన్నత అధికారులకు వేరు వేరుగా వినతి పత్రాలు అందజేశారు. సోమవారం మండలంలోని కొలిమిగుండ్ల, కలవటాల నందిపాడు మీర్జాపురం గ్రామాలకు చెందిన పలువురు రైతులు ప్రజా సమస్యల పరిష్కర వేదికలో విన్నవించేందుకు జిల్లా కేంద్రమైన నంద్యాలకు వెళ్లి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ,కాలుష్య నియంత్రణ అధికారులకు రాంకో కాలుష్యంపై వినతి పత్రం అందజేశారు. కలువటాల గ్రామ పరిధిలోని రాంకో సిమెంట్ పరిశ్రమ నుండి వెలువడుతున్న దుమ్ము,ధూళితో చుట్టుపక్కల గ్రామాలలో కొన్ని సంవత్సరాలుగా పంటలను నష్టపోతున్నామని తెలిపారు. దుమ్ము ధూళి సాగు చేసిన పంటలపై పడి దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.రాంకో పరిశ్రమ వల్లనే సాగుచేసిన పంటలను నష్టపోతున్నామని రాంకో యజమాన్యం చేత పేద రైతులను ఆదుకునేలా పంట నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. రైతులు గూడూరు నాగేశ్వరరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రమోహన్,పుట్లూరు శరత్ చంద్రారెడ్డి,కుమార్ రెడ్డి,నాగయ్య, శివరాం,శ్రీకాంత్ రెడ్డి,బోయ రామ్మోహన్, ఎస్ రామ్మోహన్,నటరాజ్ రెడ్డి,పి గోపాల్ రెడ్డి,చలమయ్య తదిత రైతులు అర్జీలు ఇచ్చారు. రైతులుప్రజా సమస్యల పరిష్కర వేదికలో విన్నవించేందుకు జిల్లా కేంద్రమైన నంద్యాలకు వెళ్లి జిల్లా కలెక్టర్, ఆర్డిఓ,కాలుష్య నియంత్రణ అధికారులకు రాంకో కాలుష్యంపై వినతి పత్రం అందజేశారు. కలువటాల గ్రామ పరిధిలోని రాంకో సిమెంట్ పరిశ్రమ నుండి వెలువడుతున్న దుమ్ము,ధూళితో చుట్టుపక్కల గ్రామాలలో కొన్ని సంవత్సరాలుగా పంటలను నష్టపోతున్నామని తెలిపారు. దుమ్ము ధూళి సాగు చేసిన పంటలపై పడి దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. రాంకో పరిశ్రమ వల్లనే సాగుచేసిన పంటలను నష్టపోతున్నామని రాంకో యజమాన్యం చేత పేద రైతులను ఆదుకునేలా పంట నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు. రైతులు గూడూరు నాగేశ్వరరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, చంద్రమోహన్,పుట్లూరు శరత్ చంద్రారెడ్డి,కుమార్ రెడ్డి,నాగయ్య, శివరాం,శ్రీకాంత్ రెడ్డి,బోయ రామ్మోహన్, ఎస్ రామ్మోహన్,నటరాజ్ రెడ్డి,పి గోపాల్ రెడ్డి,చలమయ్య తదిత రైతులు అర్జీలు ఇచ్చారు.

జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో అధికారుల బృందాలు సమన్వయంతో పనిచేసి అన్ని పారామీటర్లలో జిల్లాను ముందు స్థానంలో ఉంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పీజిఆర్ఎస్ హాలులో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా అధికారులతో కోఆర్డినేషన్ అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల లక్ష్య సాధనను అధికార బృందాలు క్షేత్రస్థాయిలో సమయ స్ఫూర్తితో పనిచేసి అన్ని పారామీటర్లలో ముందుండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిఆర్డిఏ, డిఎంహెచ్వో ఇతర శాఖలు ప్రాధాన్యత కార్యక్రమాల లక్ష్య సాధనలో కుంటుపడిన అంశాలను తన దృష్టికి తీసుకువచ్చి సమీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 11వ తేదీ కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో జిల్లాను అన్ని పారామీటర్లలో దిగువ స్థానంలో వుంచితే సహించేది లేదన్నారు. గత నెల రోజుల నుండి పారామీటర్ల ప్రగతిపై పదేపదే చెప్తున్నా ఆశించిన రీతిలో ఫలితాలు కనపడడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ల సదస్సులో ప్రతి అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి స్లాట్లు ఇచ్చి క్షుణ్ణంగా సమీక్షిస్తున్న నేపథ్యంలో అధికారులు నిర్దేశిత లక్ష్యసాధనపై దృష్టి సారించి నివేదికలు ఇవ్వాలన్నారు. తొలిరోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలపై 430 గ్రీవెన్స్ వచ్చాయని వీటన్నింటిని ఆన్లైన్ చేసి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

ఆదాని కుంభకోణాలపై సమగ్ర విచారణ చేపట్టాలి : సీపీఐ

విశాలాంధ్ర - డోన్ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదానితో కుదిరించుకున్న చీకటి ఒప్పందాలను రద్దు చేయాలని తహశీల్దార్ కార్యాలయం దగ్గర భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్ర మానికి మండల కార్యదర్శి బి.నారాయణ అధ్యక్షత వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదాని అవినీతి కుంభకోణాలపై సమగ్ర విచారణ జరపాలని ఆధాని గ్రూపు కంపెనీల అవినీతి తప్పిదాలు క్రోనీ క్యాపిటల్ విజన్ని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వం పాత్ర పై దర్యాప్తు చేయాలని అన్నారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఇంత అవినీతి బయటపడుతున్న కూడా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ మాట్లాడకపోవడం బాధాకరమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని కార్పొరేట్ శక్తులకు అవినీతికి పాల్పడిన వారందరికీ అండగా నరేంద్ర మోడీ ఉన్న వారన్నారు. దేశ సంపద ప్రభుత్వరంగా సంస్థలన్నీ వారికి కట్టబెట్టడం బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించడం రాయితీలు ఇప్పించడం తిరిగి కట్టకుంటే రుణమాఫీ చేయడం దేశాన్ని స్వరనాశనం చేస్తున్నది బిజెపి ప్రభుత్వమని రామాంజనేయులు అన్నారు. జిల్లా నంద్యాల జిల్లా కార్యదర్శి రంగనాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న అల్లర్ల తో పాటుమణిపూర్ లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంటులో చర్చ జరపాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్న ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ చట్టం పిఎఫ్ఎస్పిఎ ఉపసంహరించాలని అధిక ధరలను అరికట్టాలని, నిరుద్యోగం నిర్మూలించాలని జిడిపి తగ్గిపోతుందని వారన్నారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టర్న్ డిస్ట్రిక్ట్ కోర్టులో అదానీపై అవినీతి కేసు నమోదైందని విద్యుత్ ఒప్పందాల కోసం దాదాపు రూ.2100 కోట్లు దేశంలోని 4 రాష్ట్రాలలో అదానీ లంచాలుగా ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయని ఇందులో అత్యధికభాగం రూ.1750 కోట్లు మన రాష్ట్రంలోనే గత వైసిపి ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ముడుపులుగా ముట్టజెప్పినట్లు తెలుస్తోందని ఫలితంగా 25 సంవత్సరాలపాటు రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయల మేర విద్యుత్ చార్జీల భారం మోపబడుతుందన్నారు. గత వైసిపి రాష్ట్ర గప్రభుత్వ హయాంలో అదానీతో చేసుకున్న అన్ని ఒప్పందాలను రద్దుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే అదానిని తక్షణమే అరెస్టు చేయాలని అవినీతిపర్వంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారన్నారు . ఈ కార్యక్రమంలో సిపి ఐ పట్టణ కార్యదర్శి రాముడు సిపి ఐమండల సహాయ కార్యదర్శిలు హుస్సేన్ పీరా వరదరాజులు ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షులు రణత్ యాదవ్ మహిళా సమాఖ్య షమీం బేగంమహిళా సమాఖ్య మండల కార్యదర్శి అమృత రెడ్డిలక్ష్మీదేవి అమ్మ ఏ ఐ టి యు సి డోన్ నియోజవర్గ అధ్యక్షులు పుల్లయ్య ఏ ఐ ఎస్ ఎఫ్ మండల కార్యదర్శి మనోజ్ ప్రజాసంఘాల నాయకులు శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

బేతంచెర్ల : సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు మండల కార్యదర్శి భార్గవ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి అనంతరం తాసిల్దార్ ప్రకాష్ బాబుకు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, డి.దస్తగిరి, పట్టణ కార్యదర్శి పి. నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఎల్లకృష్ణ, శ్రీకర్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల అర్బన్ : తహసిల్దార్ ప్రియదర్శినికి సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్, ఎఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనుంజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్‌లు వినతి పత్రం అందజేశారు.

ప్రేమించలేదని నిప్పంటించిన ప్రేమోన్మాది

బాలిక మృతి, ప్రేమోన్మాదికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - నందికొట్కూరు : పట్టణంలోని బైరెడ్డి నగర్‌లో ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ప్రేమించలేదని ఓ మైనర్ బాలికపై ప్రేటోలు పోసి నిప్పంటించాడు. అనంతరం తాను నిప్పంటించుకున్నాడు ఈ ఘటనలో బాలిక అక్కడికక్కడే మృతి చెందగా ప్రేమోన్మాది తీవ్ర గాయాలయ్యాయి. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.వివరాల్లోకి వెళితే వెల్దుర్తి మండలం రామళ్లకోట కు చెందిన పద్మశాలి రామ లక్ష్మి కుమార్తె లహరి (17) నందికొట్కూరులోని బైరెడ్డి నగర్ కాలనీలో అవ్వతాత వద్ద ఉంటుంది. లహరికి మూడు ఏళ్ల వయసులో తండ్రి చనిపోయాడు. దీంతో తల్లి తమ పుట్టింటిలో తల్లిదండ్రులు వద్ద ఉంచింది. లహరి పట్టణంలో నంది జూనియర్ ప్రవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీ చదువుతుంది. వెల్దుర్తి మండలం కలుగోట్ల గ్రామానికి చెందిన రాఘవేంద్ర ప్రేమ పేరుతో గత కొంతకాలంగా లహరిని వేధిస్తు వచ్చాడు లహరి అతన్ని తిరస్కరించింది. సోమవారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో లహరి చదువుకో డానికని పక్క గదిలోకి వెళ్ళింది, అప్పటికే ఆ గదిలో ఉన్న నిందితుడు తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాలిక పై పోసి నిప్పం టించాడు. తాను కూడా నిప్పంటించుకున్నాడు,మంటలకు తట్టుకో లేక తలుపులను పగలకొట్టుకొని ప్రేమోన్మాది బయటకు వచ్చినట్లు బాలిక బంధువులు తెలిపారు. మంటలకు బాలిక అక్కడిక్కడే మృతి చెందగా నిందితుడుకి తీవ్ర గాయాలయ్యాయి.సమాచారం అందుకున్న ఆత్మకూరు డిఎస్పీ రామాంజనేయ నాయక్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. బంధువుల నుంచి సంఘటనకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిందితుడి పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం నంద్యాల జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతురాలి అవ్వ తాతలు సావిత్రమ్మ మాదవయ్యల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ బృందాని పిలిపించి దర్యాప్తు చేపట్టారు. సమాచారం అందుకున్న నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జిల్లా ఎస్పీ వెంట నందికొట్కూరు సీఐలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, సుబ్రమణ్యం, ఎస్సైలు సురేష్ బాబు, ఓబులేసు, తిరిపాలు, లక్ష్మీ నారాయణ, జగన్మోహన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

లహరి కుటుంబానికి న్యాయం చేయాలి

నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి నగర్ కాలనీకి చెందిన లహరి అనే విద్యార్థి నంది కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నది లహరిని ఒక యువకుడు ప్రేమ పేరుతో సోమవారం వేకువజామున నాలుగు గంటలకు ఆమెపై పెట్రోల్ పోసి అంటించడంతో శరీరమంతా కాలిపోయి ప్రాణాలు కోల్పోవడం తో విషయం తెలుసుకున్న సిపిఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు రఘురాంమూర్తి, రమేష్ బాబు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలోని కేజీ రోడ్డుపై విద్యార్థినికి న్యాయం జరగాలని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలని, కుటుంబంలో తల్లికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు మహానంది, దినేష్ ,వినోదు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అట్టహాసంగా మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్ ప్రమాణ స్వీకారం..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా ముస్తాక్ అహ్మద్ అట్టహాసంగా ప్రమాణస్వీకారం చేశారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు భారీగా తరలి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షరీఫ్, విజయవాడ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్క ఆనంద్ బాబుల సమక్షంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ గా మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. కార్పొరేషన్ ఎండి యాకూబ్ మూలానా ముస్తాక్ అహ్మద్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ తన కష్టానికి గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఈ పదవి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ముస్లింల అభివృద్ధి కోసం అను నిత్యం ఉంటానని ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పేరు పేరునా మౌలానా ధన్యవాదాలు తెలిపారు.

నాటు సారా స్థావరాలపై దాడి

విశాలాంధ్ర - ఆత్మకూరు రూలల్ : నంద్యాల జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ యస్. రవికుమార్ అదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నంద్యాల వి.రాముడు ఆధ్వర్యంలో యస్.కిశోర్ కుమార్ ఆత్మకూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ అధ్వర్యములో వీరస్వామి ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్, పి.జగదీష్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్,వారి సిబ్బంధి,కలిసి ఆత్మకూర్ మండల పరిధిలో భావనసివంక అటవీ ప్రాంతములలో నాటు సారాకి సిద్ధమ్ చేసిన మొత్తం 700 వందల లీటర్ల బెల్లం ఊట సు,ధ్వంసము చేసి కేసు నమోదు చేయడం జరిగింధి.తదుపరి ఎవరైనా అక్రమంగా నాటు సారా తయారీ,అమ్మకాలకు పాల్పడిన ట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 10, డిసెంబర్ 2024

ప్రజలతో విరాళాల సేకరణ : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : నిత్యం ప్రజలతో మమేకమై పేద బడుగు బలహీన వర్గాల వారికి అండగా ఉండే సీపీఐకి బారీ ఎత్తున విరాళాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, నగర కార్యదర్శి పీ.రామకృష్ణారెడ్డిలు కోరారు. సోమవారం సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో ఇంటింటా విరాళాల సేకరణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు 16, 17,19,20 ,37, 38వ వార్డులలో విరాళాల సేకరణ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డులో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ మునెప్ప నాయకత్వంలో విరాళాల సేకరణ కార్యక్రమం జరిగింది. 19వ వార్డులో నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి నాయకత్వంలో విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో సీపీఐ చేపట్టిన విరాళాల కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ప్రజలు విరాళాలు ఇవ్వడంతోనే గత వంద సంవత్సరాలుగా ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీలు పేద బడుగు బలహీన వర్గాల ప్రయోజనాల కోసం అవిశ్రాంత రాజీలేని పోరాటం నిర్వహిస్తున్నాయన్నారు. ప్రజల ఆదరణ కమ్యూనిస్టు పార్టీల వైపు ఉండడంతోనే ఇప్పటిదాకా కమ్యూనిస్టులు ప్రభుత్వాలకు భయపడకుండా పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలు కమ్యూనిస్టులను ఆదరించాలని విరివిగా విరాళాలు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. విరాళాల సేకరణ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, చంద్రశేఖర్ ,నగర కార్యవర్గ సభ్యులు బీసన్న ,అన్వర్ భాష ,కుమార్ ,సోమన, అమినాబి ,నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మున్సిపల్ కార్మి కుల సమస్యలు పరిష్కరిం చాలని ఏఐటీయూసీ జిల్లా కా ర్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు. సోమవారం కర్నూలు ప్రజారోగ్య విభాగంలో పనిచే స్తున్న పారిశుద్ధ కార్మికుల తమ దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ధర్నా నుద్దేశించి మునెప్ప మాట్లాడుతూ 2024 సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం అంగీకరించిన మున్సిపల్ కార్మికుల డిమాండ్ల ను పరి ష్కరించలేదన్నారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం కూడా మున్సిపల్ కార్మికుల డిమాండ్లను పట్టించుకోవడము లేదన్నారు. తక్షణం ప్రభుత్వం స్పందించి ఔట్సోర్సింగ్ కార్మికుల బకాయి వేతనాలు చెల్లించాలని యూనిఫామ్ బట్టలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు 26వేల రూపాయలు చెల్లించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, టైమ్ స్కేల్ కార్మికుల ను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు .అనంతరం మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పులగం మద్దిలేటి మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికులకు గత మూడు సంవత్సరముల నుండి పెండింగ్లో ఉన్న సరెండర్ లీవ్ వేతనాలను చెల్లించాలని, డిఏ లను విడుదల చేయాలని 11వ పీఆర్సీ, 12వ పీఆర్సీ కమిషన్లను ఏర్పాటు చేయాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ,కోవిడ్ 19 తరువాత తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకురావాలన్నా రు.మున్సిపల్ కార్మికులు ఆడబిడ్డలతో ఆనందంగా గడి పేందుకు ఆదివారం రోజు పూర్తి సెలవులు ఇవ్వాలన్నారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న మున్సిపల్ కార్మి కులసమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, డిప్యూటీ కార్యదర్శి టి.రామాంజనేయులు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఈశ్వర్,హెూటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం ,మున్సిపల్ కాంటాక్ట్ సంఘం నాయకులు దేవసహాయం ,మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : పట్టణంలో మునిసిపల్ పరిధిలో పనిచేస్తున్న టువంటి పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యల్లప్ప, శివకృష్ణ ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు మునిసిపల్ కార్మికులు చిన్న రంగడు, హరిప్రసాద్, ఈరన్న,సోమయ్య, ఎఐటియూసి నాయకులు విజయేంద్ర, కాజా, నరసింహులు, రామంజి, ఖాదర్,సమీర్, మదిలేటి, నరసింహులు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జాతీయ సమితి సభ్యురాలిగా శ్రావణి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) జాతీయ సమితి సభ్యురాలిగా ఏపీ మహిళా సమాఖ్య కర్నూలు జిల్లా కార్యదర్శి శ్రావణి ఎన్నిక పట్ల ఏపీ మహిళా సమాఖ్య కర్నూలు నగర కార్యదర్శి భారతి,నగర నాయకురాలు రేణుకలు ఒక ప్రకటనలో సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కర్నూలు జిల్లా కార్యదర్శిగా జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేక పోరాటాలు కొనసాగిస్తుందని మహిళా లోకానికి అండగా నిలుస్తుందని కొన్నియాడారు. శ్రావణి ఢిల్లీ నగరంలో జరుగుతున్న జాతీయ మహిళా సమాఖ్య 22 వ జాతీయ మహాసభలలో జాతీయ సమితి సభ్యురాలుగా ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో శ్రావణి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పైన మడమ తిప్పని పోరాటాల నిర్వహిస్తూ భారత రాజ్యాంగం మహిళల కనిపించిన హక్కుల పరిరక్షణ కోసం భారతీయ సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న లైంగిక వేధింపుల పట్ల పోరాటాలు సాగిస్తూ మహిళలకు అండగా ఉంటూ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు.

జిల్లాస్థాయి పోటీలలో పథకాలు విద్యార్థులు

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 8న కిడ్స్ వరల్డ్లో జరిగిన జిల్లా స్థాయి ఉషూ పోటీలలో జే యం జె ఇంగ్లీష్ పాఠశాల విద్యార్థులు 27 పథకాలు సాధించడంతో సోమవారం స్కూల్ ఆవరణలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎలిజబెత్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నారులు చదువుతోపాటు కరాటే ఉషూ లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని ఈ క్రీడా ఆత్మ రక్షణకు ఆరోగ్యానికి తోడ్పడుతుందన్నారు. అనంతరం పథకాలు సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పథకాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉషూ సంఘం కార్యదర్శి టి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

విశాలాంధ్ర-గూడూరు: మున్సిపల్ కార్యాలయ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణం నందు సమస్యల పరిష్కారం కోరుతూ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్నికల్,నాన్ టెక్నికల్ ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచడంతోపాటు 15 ఏళ్లు పైబడిన కార్మికులను క్రమబద్దీకరించి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలను కూడా కార్మికులకు వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్లో పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికులకు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనిచో ఉద్యమం పడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు అరవింద్, దూకేశ్వరావు, అల్లి భాష, మధు, కాజా హుస్సేన్, జయన్న, హుస్సేన్ ఖాన్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

విశాలాంధ్ర - ఆదోని : పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్స్ శ్రీనివాసరాజు, వేణు సూర్య, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవి కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ చేతన్ ప్రియ, డిప్యూటీ డిఎంహెచ్వో సత్యవతి, ఆర్ అండ్ బి డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ డిఈవో వెంకట రమణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సర్జికల్స్ మెటీరియల్ విరాళం

విశాలాంధ్ర - కర్నూలు వైద్యశాల : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు శ్రీ అశ్విని హాస్పిటల్ వారు రెండు లక్షల పదివేల రూపాయల విలువ గల 300 సర్జికల్స్ గౌన్లు మరియు టవల్స్ ను కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సోమవారం మధ్యాహ్నం 11 గంటలకు శ్రీ అశ్విని హాస్పిటల్ డైరెక్టర్ సి.శ్రీనివాసరెడ్డి, ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ అశ్వినిలు జిజి హెచ్ పర్యవేక్షకులు డాక్టర్ కే.వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇంత పెద్ద మొత్తంలో విరాళం అందించిన డాక్టర్ శ్రీ శ్రీనివాసరెడ్డి ,డాక్టర్ అశ్వినిలకు ప్రత్యేకమైన అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపర్ ఇంటెండెంట్లు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ సీతారామయ్య ,అనస్తీసియా హెచ్ ఓ డి డాక్టర్ విశాల, హాస్పిటల్ ఏవో డాక్టర్ కిరణ్ కుమార్ , అశ్విని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్, నర్సింగ్ సూపర్ అటెండెంట్ శ్రీమతి విమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య

విశాలాంధ్ర - ఆలూరు : సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆద్వరంలో హోలహర్వి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కౌలు రైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య అధ్యక్ష వహించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 6నెలలు కాలం పూర్తయిన ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు పథకాల భాగంగా రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు పెంచుతామని చెప్పి ఖరీఫ్ సీజన్ పూర్తయిపోయి, రబీ సీజన్ కూడా సగం పూర్తి కావస్తుంది కానీ ఇప్పటివరకు ప్రభుత్వం పెట్టుబడి సాయంపై ఏం మాట్లాడకపోవడం సిగ్గుచేటని దీని కారణంగా రైతుల అనేక ఇబ్బందులు పడుతున్నారని. పంట పెట్టుబడి కోసం రైతుల లక్షలు అప్పులు చేసి అప్పుల పాలయ్యారని, ప్రభుత్వం 'అన్న దాత సుఖీభవ' అని పేరు మార్చారు తప్ప ఏమి సాయం చేయ లేదని, తక్షణమే చెప్పిన విధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు రూ.20వేలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని క్వింటాలకు రూ.30 వేలు ధర నిర్వహించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులతో కలిసి ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతు సంఘం నాయకులు ఎర్రస్వామి, నాగరాజు, శివప్ప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను మంజూరు చేయండి

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ (కోస్గి) : పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ 2014వ సంవత్సరం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పశువుల పెంపకం గొర్రెల పెంపకందారులకు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో గోకులం అనే పథకం ద్వారా షెడ్లు నిర్మించుటకు నిధులను మంజూరు చేశారు. అయితే చాలామంది షెడ్లు నిర్మించుకున్న బిల్లులు మంజూరు చేయలేక పెండింగ్లో నిలిచిపో యాయన్నారు. ప్రభుత్వం మారడంతో బిల్లులు మంజూరు కాక పెండింగ్లో ఉండిపోయాయని అన్నారు. దీంతో చాలామంది పెంపకం దారులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని తెలిపారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ షెడ్లను నిర్మిస్తామని చెప్పడం విచారకరమన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులను మంజూరు చేసి లబ్ధిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వలసలు పోతున్న కూలీలకు గేదెలు, గొర్రెలు సబ్సిడీ కింద అందించి వలస నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. ఉచిత వైద్యం తో పాటు బీమా ఇన్సూరెన్స్ వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పశు ఆసుపత్రి సిబ్బంది బ్రహ్మయ్యకు అందజేశారు. క్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఓంకార స్వామి, నాయకులు థామస్ శ్రీనివాసులు మహాదేవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రెండు సెంట్లు స్థలం ఇవ్వండి

కమిషనర్కు సీపీఐ నాయకుల వినతి..

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : సీపీఐ వన్ టౌన్ ఏరియా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని కోరుతూ కమిషనర్ ఎస్ రవీంద్రబాబు కు సీపీఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మున్నెప్ప,సిపిఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్న సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటిదాకా పేదలకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఈ రాష్ట్రములోని పేదలందరికీ సొంత ఇంటి కల నెరవేరుస్తానని పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు ఇంటి స్థలం,గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు గుర్తు చేశారు. ఇప్పటిదాకా కూటమి ప్రభుత్వం ఆ వైపున కార్యాచరణ మొదలు పెట్టలేదన్నారు. రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇంటి స్థలం లేని పేదలందరినీ ఏకం చేసి రెండు సెట్ల ఇంటి స్థలం సాధించుకునే వరకు పోరాటం చేపడుతామని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా గత ప్రభుత్వం చేసిన తప్పిదాలు చేయకుండగా ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒకటైన రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షలు సరిపోదని, ఐదు లక్షల రూపాయలు ఇచ్చి,ఇసుక, సిమెంటు, స్టీలు ప్రభుత్వమే ఫ్రీగా సరఫరా చేయాలని కోరారు. పేదలు నివాసయోగ్యంగా ఉండే ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఇవ్వాలని లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూములలో జెండాలు పాతి పేదలకు రెండు సెట్ల ఇంటిస్థలం ఇస్తామని, వాటికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రూరల్ మండల కార్యదర్శి సురేంద్ర, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు సిపిఐ మహిళా సమాఖ్య నగర నాయకురాలు దేవి భాయ్,సిపిఐ నగర నాయకులు మౌలాలి, రాముడు, కృష్ణ తహరాబాను, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్టేట్ క్యాన్సర్ హాస్పటల్లో మౌలిక వసతులు కల్పించాలి

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆవరణంలో 120 కోట్లతో నిర్మించిన స్టేట్ క్యాన్సర్ హాస్పటల్లో వెంటనే మెరుగైన మౌలిక వసతులు కల్పించి క్యాన్సర్ పేషంట్లకి మెరుగైన వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ నాయకులు కోరారు.సోమవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో జిల్లా కలెక్టర్ రంజిత్ భాషకి వినతి పత్రం సమర్పించారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కె శ్రీనివాసులు ,నగర కార్యదర్శి బాబయ్య ,నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూలి 120 కోట్లు నిధులు వెచ్చించి స్టేట్ క్యాన్సర్ హాస్పిటల్ ని కట్టించి 2024 మార్చి 7 తేదీన ప్రారంభించి 9 నెలలు గడుస్తా ఉన్న ఇప్పటివరకు మౌలిక వసతులు కల్పించకపోవడంతో క్యాన్సర్ రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందడం లేదన్నారు. ముఖ్యంగా ఆక్సిజన్ పైప్ లైన్, వెంటిలేటర్స్, ఐసియులో మంచాలు బెడ్స్ ఏర్పాటు చేయడం అత్యవసర సమయాలలో కరెంటు కోతలు లేకుండా నిర్వహించేందుకు జనరేటర్ సౌకర్యం ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. సిబ్బందిని కూడా నియమించలేదన్నారు. వెంటనే ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలని వారు కోరారు.

ప్రజల సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రజల సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాష అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారాల పై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్కు సంబంధించి లాగిన్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొన్ని శాఖల అధికారులు లాగిన్ లో వచ్చిన దరఖాస్తులను ఓపెన్ చేసి చూడడం లేదని, ఈ అంశంలో నిర్లక్ష్యం ఉండకూడదని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.. సి.బెలగల్ తహశీల్దార్,కర్నూలు ఆర్డీఓ, వెల్దుర్తి తహశీల్దార్, మద్దికెర తహశీల్దార్,గూడూరు తహశీల్దార్, ఎమ్మిగనూరు తహశీల్దార్ 1 నుంచి 5 రోజుల్లోపు అర్జీలు చూడలేదని, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి 7 రోజులైనా చూడలేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.. ఎప్పటికప్పుడు సైట్ ఓపెన్ చేసి పరిశీలించి అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా మండల విద్యాశాఖ అధికారి, ఆదోని లాగిన్ కు అర్జీ వచ్చి 14 రోజులైనా ఇంకా ఎందుకు ఓపెన్ చేసి చూడలేదని, అతనిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు.రీఓపెన్ కేసులకు సంబంధించి డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, పత్తికొండ వద్ద 6 కేసులు రీఓపెన్ అయ్యాయని, వాటిని నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సిఎంఓ గ్రీవెన్స్ లకు సంబంధించి ఇంకా 10 అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని జాప్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తులకు రూ.8కోట్లు మంజూరు జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తుల కోసం ప్రభుత్వం రూ.8 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని కలెక్టర్ వెల్లడించారు. వెంటనే ఏపీడబ్ల్యూడీఐపీ ద్వారా పనులు చేపట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. అదే విధంగా బిసి సంక్షేమ వసతి గృహాల మరమ్మత్తుల కోసం నిధుల మంజూరు చేయాలని కోరుతూ సంబంధిత శాఖ ఉన్నతాధికారికి డిఓ లేఖను తయారుచేసి తీసుకురావాలని కలెక్టర్ బీసీ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తులను పరిష్కరిస్తాం

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన రెవిన్యూసదస్సు రైతులు సద్వినియోగం చేసుకోవాలని వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరిస్తామని ట్రయిని కలెక్టర్ కళ్యాణి అన్నారు సోమవారం నన్నూరు గ్రామంలో తహసీల్దార్ విద్యాసాగర్ అధ్యక్షతన రెవిన్యూ సదస్సు నిర్వహించారు. రైతులనుండి 250 దరఖాస్తులు వచ్చాయని భూమి కొలతలు సాగుచేకున్న భూములను ఆన్లైన్లో నమోదు చేయాలనీ పాసు భూక్కులు ఇవ్వాలని అనేకమంది రైతులు దరఖాస్తులు చేసుకున్నారు గతప్రభుత్వం ఆన్లైన్ లోఉన్నా భూములను ఆన్లైన్ నుండి రైతుల పేర్లలను తొలగించారని వాటినికూడా ఆన్లైన్ లో సమోదుచేయాలనీ రైతులు కోరారు. జిల్లా టీడీపీ కార్యవర్గ సభ్యులు బి. విస్వేశ్వర రెడ్డి టీడీపీ మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఖాజామియ్య బీసీ సెల్ నాయకులు తలారి విజేయుడు మాజీ మండలకోఆప్షన్ మెంబెర్ షాంశుద్దీన్ ఖరీమ్ ఖాన్ మండల మైనారిటీ నాయకులు హుసేన్సర్కార్ పట్టేలా మోహన్ డిష్ జయ్యాన్న విద్యాకామిటి చైర్మన్ మొల్లాజాకీర్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

విశాలాంధ్ర - ఆదోని : కూటమి ప్రభుత్వాలు ఎన్నికలలో ప్రజలకి ఇచ్చిన హామీ ప్రకారం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్లు విధానాన్ని రద్దు చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, సిపిఐ సీనియర్ నాయకులు కే.లక్ష్మారెడ్డి, మండల కార్యదర్శి కల్లుబావిరాజు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఏ విజయ్, లక్ష్మీనారాయణ, హర్షద్, కుమారస్వామి, ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వెంకన్న, వైటి భీమేష్, షేక్షావలి ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అంజిత్ గౌడ్, రమేష్, గిరిమల్లప్ప పట్టణ అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్, దస్తగిరి,లింగప్ప సిపిఐ పట్టణ మండల శాఖ కార్యదర్శి సత్యనారాయణ నగేష్ మెకానిక్ వలి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్ నిర్మాణం చేపట్టాలి

విశాలాంధ్ర - కోడుమూరు : నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు పట్టణంలో ఎకరా ప్రభుత్వ పోరంబోకు స్థలం కేటాయించి,అంబేద్కర్ భవన్ నిర్మాణం చేపట్టాలని ఎస్సి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి తరపున ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఆంధ్రయ్య మాదిగ,ఎంఎస్పి ప్రచార కార్యదర్శి రాజు మాదిగ,కోడుమూరు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నగేష్ మాదిగలు కోరారు.ఈ మేరకు కోడుమూరు పట్టణంలోని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వారంతా సోమవారం పట్టణంలోని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో కోడుమూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సీల కోసం అంబేద్కర్ భవనం నిర్మాణం కోసం ఒక ఎకరా స్థలం ఎస్సీల కోసం కేటాయించి,అంబేద్కర్ భవనం నిర్మాణం చేపట్టాలని కోరుతూ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ భాగ్యరత్నకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో అయ్యన్న, మాదన్న,రాముడు,భగవంతుడు,నాగేంద్ర,సుంకన్న,రాజన్న,మోషన్న,ఎర్రన్న,మాదన్న,ఆయ్యలు తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-పత్తికొండ: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి స్కానింగ్ కోసం వచ్చిన గర్భిణీ స్త్రీలకు ఎమ్మెల్యే కే ఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో సోమవారం తెలుగుదేశం నాయకులు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ కల్పన మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుండి స్కానింగ్, రక్త పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీల ఇబ్బందులను గుర్తించిన ఎమ్మెల్యే పౌష్టికాహారం అందించడం శుభపరిణామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెంకటరాముడు, శివరాముడు, హరినాథ్, కోటేశ్వర్ గౌడ్, రమేష్, పరమేశు, భాస్కర్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

విశాలాంధ్ర - ఆదోని క్రైం: మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్లో అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిన పనిచేస్తున్న కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏపీ ఇంజనీర్ వర్కర్స్ అసోసియేషన్ ఆదోని నాయకులు తిప్పన్న, పీరా డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ శాంతకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఇంజనీరింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర పిలుపుమేరకు దశలవారీగా స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు, ఉన్నత స్థాయి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది అన్నారు. మున్సిపల్ కార్యాలయాల్లో ఇంజనీరింగ్ సెక్షన్ లో గుంతలు పూడ్చడం, లీకేజీలు, పైపుల మరమ్మత్తులు చేస్తూ అహర్నిశలు శ్రమిస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, మంగళవారం 10, డిసెంబర్ 2024

నీటి కుంటలో పడి రైతన్న నేస్తాలు మృతి

కన్నీటి పర్యంతమైన రైతు

విశాలాంధ్ర-పాణ్యం : మండల పరిధిలోని అనుపూరు మజార గ్రామమైన అహల్యాపురంలో రైతు నేస్తాలు (వృషబాలు) ప్రమాదవశాత్తు సోమవారం నీటి కుంటలో చనిపోయిన విషాద ఘటన చోటుచేసుకుంది. దీనితో ఆ రైతు కన్నీటి పర్యంతమయ్యాడు. వివరాలలోకి వెళితే అహల్యపురం గ్రామానికి చెందిన పోలుగారి ప్రసాద్,భార్య రూతమ్మతో కలిసి పొలానికి వ్యవసాయ పనుల నిమిత్తం ఎద్దుల బండిపై వెళ్లారు. పొలానికి మందు పిచికారి చేయడానికి నీటి కుంటల వద్ద ఎద్దుల బండిని నిలబెట్టుకుని డ్రమ్ములలో నీటిని నింపుకునే సమయంలో ఎద్దులు బెదిరి దాదాపు 30 అడుగుల నీటి కుంటలో ఎద్దుల బండితోపాటు భార్య రూతమ్మ కూడా నీటి కుంటలో పడిపోయింది. వెంటనే భర్త ప్రసాద్ ప్రాణాలకు తెగించి భార్యను కాపాడుకోగలిగినాడు గాని,తనకు జీవనాధారమైన రెండు ఎద్దులను కాపాడుకోలేకపోయాడు. ఈ ఎద్దుల విలువ దాదాపు రెండు లక్షల రూపాయలు ఉంటుందని స్థానిక రైతులు తెలిపారు. తన కళ్లఎదుటే రెండు వృషబాలు చనిపోవడం చూసి రైతు ప్రసాదు తట్టుకోలేకపోయాడు. ఈ నీటి కుంటలు గతంలో రైల్వే ట్రాక్ పనుల కోసం సదరు కాంట్రాక్టర్ మట్టిని తరలించారు. అవే నీటి కుంటలు నేడు ప్రమాద భరితంగా ఎద్దుల పాలిట శాపంగా మారాయి. రైతు ప్రసాద్ ను ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్ర బాబు
ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 17 అర్జీలు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రతి సోమవారం నగరపాలకలో నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చే ఫిర్యాదులను జాప్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని నగరపాలక కమిషనర్ ఎస్.రవీంద్రబాబు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. వాటన్నింటిని నిశితంగా పరిశీలించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష్ణ, మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఎస్ఈ రాజశేఖర్, ప్రజారోగ్యధికారి కె.విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఎంఈలు శేషసాయి, సత్యనారాయణ, ఆర్ఓ జునైద్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మక కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-పాములపాడు : మండల కేంద్రమైన పాములపాడులోని యంపీడిఓ కార్యాలయంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో పాడించిన ఆకుకూరలు, కూరగాయలును సోమవారం ప్రజా పిర్యాదులు పరిష్కారాల వేదిక కార్యక్రమంలో చంద్ర శేఖర్, వ్యవసాయ అధికారి ఫణీశ్వరెడ్డి కలిసి అమ్మకం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రసాయన ఎరువులు ద్వారా పండించిన పంటలు తినటం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ప్రకృతి వ్యవసాయ ద్వారా పండిచిన పంటలను తినడం వల్ల ఆరోగ్య కరమైన ఆహారం, మనకి కావాల్సిన రోగ నిరోధక శక్తి లభిస్తుంది ,ప్రకృతి వ్యవసాయ చేయడం వల్ల రైతులకు నికర ఆదాయం వస్తుంది ప్రతి రైతు తన పొలంలో కొంత విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయం చేయాలి అని తెలిపారు.

ల్యాబ్ ప్రారంభించిన ఆర్‌యూ వైస్ ఛాన్సర్

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : రాయలసీమ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్టుమెంటులో ఆధునీకరించిన లాంగ్వేజ్ ల్యాబును వర్సిటీ వైస్ ఛాన్సులర్ ఆచార్య ఎన్.టి.కె. నాయక్ సోమవారం ప్రారంభించారు . విద్యార్థుల్లో భాషానైపుణ్యాలను పెంపొందించడానికి 25 కంప్యూటర్లతో ల్యాబును ఆధునీకరించినట్లు ఆచార్య నాయక్ తెలిపారు. ఇంగ్లీషుభాషా సాహిత్యాలను అభ్యసిస్తున్న విద్యార్థులు లాంగ్వేజుల్యాబులోని సౌకర్యాలను వినియోగించుకుంటూ చదువులో ముందుకు పోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రముఖ ఆంగ్లకవి జాన్ మిల్టన్ జయంతిని పురస్కరించుకొని డిపార్టుమెంటులో నిర్వహించిన కార్యక్రమంలో వి.సి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు డిపార్టుమెంటు కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీనివాసులు, ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. నరసింహులు, అధ్యాపకులు జాయిస్, డాక్టర్ సులేఖారాణి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ.20 లక్షలు విరాళం

విశాలాంధ్ర - మద్దికెర : మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్నటువంటి శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి కీర్తిశేషులు శ్రీ ఊటుకూరు విజయ మోహన్ రెడ్డి (రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్) భార్య ఊటుకూరు స్వర్ణలతా రెడ్డి,వీరి కుమారుడు ఊటుకూరు అనిల్ కుమార్ రెడ్డి, కూతురు అంజులతా రెడ్డిల కుటుంబ సభ్యులను శ్రీకృష్ణ దేవాలయ కమిటీ సభ్యులు నిర్మాణానికి తమ వంతు సహాయం అందించాలని కోరగా కీర్తిశేషులు ఊటుకూరు విజయ మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులు శ్రీకృష్ణ దేవాలయం గోపురం నిర్మాణానికి రూ.20, లక్షల రూపాయలు అందజేశారు. దేవాలయ కమిటీ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

నేడు ప్రత్యేక విద్యుత్ అదాలత్

విశాలాంధ్ర -బళ్లారి చౌరస్తా: కర్నూలు జిల్లా మంత్రాలయం సబ్ డివిజన్ లోని 33/11 సబ్ స్టేషన్ నందు ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు కర్నూలు విద్యుత్ భవన్ సూపరిండెంట్ ఇంజనీరు ఎం. ఉమాపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం రైల్వే స్టేషన్ రోడ్డులోని పవర్‌హౌస్‌లో 11.30 గంటల నుంచి 1.30 గంటల వరకు నిర్వహిస్తారన్నారు. ఈకార్యక్రమానికి విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి (రిటైర్డ్ జడ్జి) హాజరవుతారన్నారు. ఎమ్మిగనూరు డివిజన్ పరిధిలోని ఎమ్మిగనూరు, మంత్రాలయం, గూడూరు మండలాల వినియోగదారులు, రైతులు, విద్యుత్ అదాలత్‌లో తమ సమస్య లు తెలిపి పరిష్కారం పొందాలని ఆయన సూచించారు.

ప్రతి కుటుంబానికి పని కల్పిస్తాం

విశాలాంధ్ర - కౌతాళం రూరల్ : మండలంలోని ప్రతి కుటుంబానికి ఉపాధి పని కల్పించి ఆదుకుంటామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఉల్లిగయ్య అన్నారు. సోమవారం ఉదయం మండల పరిధిలోని నది తీర ప్రాంతమైన వల్లూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ ముగియడంతో చాలామంది చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు వలసలు పోవడం ప్రారంభించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం వలసలు నివారించడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అందు కోసం రైతులు రైతు కూలీలు అధైర్యపడకుండా సొంత గ్రామాలలో పనులు చేసి తగిన కూలీల వేతనం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడిగప్ప గౌడ్ ఏపీఓ మధు శంకర్ టెక్నికల్ అసిస్టెంట్ సుధాకర్ ఫీల్డ్ అసిస్టెంట్ ఆదిభసువ పాల్గొన్నారు.

రిజర్వాయర్లో 7.5 లక్షల చేప పిల్లలు విడుదల

విశాలాంధ్ర - వెలుగోడు : తెలుగు గంగ ప్రాజెక్టులో భాగమైన ఎన్టీఆర్ జలాశయంలో సోమవారం శ్రీశైలం శాసనసభ్యుడు బుడ్డా రాజశేఖర్ రెడ్డి చేప పిల్లలను విడుదల చేశారు. వెలుగోడు పట్టణంలోని బెస్త సంఘము ఆధ్వర్యంలో మత్స్యశాఖ అధికారులు రిజర్వాయర్లో 7.5 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారులు రిజర్వాయర్లో 20 లక్షల చేప పిల్లలు వదలాలని ప్రతిపాదనలు తెచ్చారని, మిగతా చేప పిల్లలను త్వరలో మత్స్యశాఖ అధికారులు వదులుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం మశకారుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, మత్స్యకారులకు వలలు తెప్పలు పంపిణీ చేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ రాఘవరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్, తెలుగంగ ప్రాజెక్టు ఇన్చార్జి మల్లికార్జున, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు , రైతు సంఘం అధ్యక్షుడు సూర్యనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు శేషి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, టిడిపి నాయకులు తెలుగు రమణ, తెలుగు రవికుమార్, డాక్టర్ జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లు ఏర్పాటు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రంలో సర్పంచ్ శివరాముడు ఆధ్వర్యంలో పలు వీధులకు సోమవారం విద్యుత్ వీధిలైట్లను ఏర్పాటు చేశారు. కుంట చేను,నాయన పల్లి రోడ్డు కాలనీలలోని వీది లైట్లు మరమ్మతులకు గురి కావడంతో వెలగడం లేదు. కాలనీలలో చీకట్లో అలముకోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సర్పంచ్ ఆధ్వర్యంలో మరమ్మతుకు గురైన వీధిలైట్లలో కొన్నింటిని సరి చేసి, మరి కొన్నిటిని తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేశారు. వీది లైట్లు ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సాగు నీటి సంఘ ఎన్నికలపై శిక్షణ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని 11సాగు నీటి సంఘాలకు ఈ నెల 14న ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు రవికుమార్ తెలిపారు.సోమవారం వాసవి కళ్యాణ మండపంలో పిఓలు,ఏపిఓలు,ఎన్నికల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పకడ్బందిగా నిర్వహించాలన్నారు. డి.వనిపెంట, చింతలచెరువు, ముత్యాలపాడు చెరువులకు,కేసి కెనాల్,టిజిపి కాలువల పరధిలో గల 11 సాగు నీటి సంఘాలకు,108టీసీలకు ఎన్నికలు జరుగుతాయన్నారు.ఎన్నికల అధికారులు నిబంధనల మేరకు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఓ రంగనేతాజీ,ఎంఈఓ అనురాధ, ఏఈలు కొండారెడ్డి,జగ్గయ్య,నరసింహరావు,పశు వైద్యాధికారులు సాయి బాబా,దీపకుమారి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రసాయనాలకు స్వస్తి పలకాలి

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు మండలం గుంతకందాల గ్రామంలో వరి కోత అనంతరం ఆరబోసిన వారి ధాన్యాన్ని సోమవారం ఏవో పవన్ కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో అత్యంత ప్రధానమైనది ఆహారం, వ్యవసాయంలో రసాయనాలు ఉపయోగించకుండా పండించిన ఆహార ధాన్యాలే మనిషి మనుగడకు మూలం. వ్యవసాయంతో పాటు రకరకాల కూరగాయలు, ఆకుకూరలు, పండ్ల చెట్లు, ఔషధ మొక్కలు, చిరుధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు పండించడం వ్యవసాయానికి అనుబంధం కావాలి. చిన్న సన్నకారు రైతులు సమూహాలుగా, సహకార బృందాలుగా గ్రామ గ్రామాన ఏర్పడి మోనో కల్చర్ వదిలి బహుళ పంటల వ్యవసాయానికి నాంది పలికితేనె రైతులు ఆర్థికంగా లబ్ధి పొందుతారని ఏఓ పవన్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు ప్రదర్శన వెలుగోడు ఎంపీడీవో కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఆహార ఉత్పత్తులు కూరగాయలు మండల స్థాయి అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సుధారాణి, అంజిత్ కుమార్ రెడ్డి రామకృష్ణ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కృష్ణ స్వామి నాగేంద్ర హేమలత పలువురు రైతులు పాల్గొన్నారు.

పొగాకు పంటలను సురక్షిత ప్రాంతాలలో నిల్వచేసుకోవాలి

విశాలాంధ్ర - ఓర్వకల్లు : ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం వలన రాబోవు 15వ తేదీ వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసిందని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ తెలిపారు. రైతులు ఈ వర్షాల నేపథ్యంలో వరి కోతలు, పొగాకు కోతలు మరియు ఇతర వ్యవసాయ పనుల్లో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట పొలాలను వర్షాలకు ముందు కోయరాదని తెలియజేశారు. కోత కోసిన వరి పంట పొలంలో ఉన్నట్లయితే గింజ మొలకెత్తకుండా ఉండడానికి ఎకరానికి 25 కిలోల ఉప్పును చల్లుకోవాలని తెలియజేశారు.కోతకోసిన ధాన్యాన్ని, పొగాకును సురక్షిత ప్రదేశాల్లో టార్పాలిన్లుతో కప్పుకోవాలని తెలియజేశారు. వర్షం పడితే రైతులు పంట పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేశారు.

దేశ ప్రధాని పదవినే త్యాగం చేసిన సోనియా గాంధీ
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పరిగెల మురళీకృష్ణ

విశాలాంధ్ర - జిల్లా పరిషత్తు కర్నూలు : దేశ అత్యున్నత ప్రధాని పదవినే తృణప్రాయంగా తిరస్కరించి త్యాగం చేసిన శ్రీమతి సోనియా గాంధీ త్యాగశీలి అని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు పాలక మండలి మాజీ సభ్యులు, పరిగెల మురళీకృష్ణ ఆమె త్యాగాన్ని అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైయస్ షర్మిలా రెడ్డి ఆదేశాల మేరకు శ్రీమతి సోనియా గాంధీ బర్తడే సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీమతి సోనియా గాంధీ అంది వచ్చిన ప్రధాని పదవినే తృణప్రాయంగా తోచిపుచ్చి పార్టీ సీనియరయిన ఆర్థికవేత్త శ్రీ మన్మోహన్ సింగని ప్రధాని పదవి సీట్లో కూర్చోబెట్టిందని ఆమె పార్టీ కోసం చేసిన త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు, కర్నూలు సిటీ అధ్యక్షులు షేక్ జిలాని భాష, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కాంగ్రెస్ నాయకులు యన్ సి బజారన్న, కె సత్యనారాయణ గుప్త, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ప్రధాన కార్యదర్శి, ఎన్ సుంకన్న, ఎస్ ప్రమీల, అనంతరత్నంమాదిగ, బి సుబ్రహ్మణ్యం, షేక్ మాలిక్, జాన్ సదానందం, అబ్దుల్ హై, పశుపల ప్రతాపరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

విశాలాంధ్ర - గూడూరు : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా వైద్యులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని జిల్లా ఇమ్యూనిజేషన్ అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు సూచించారు. సోమవారం గూడూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి ఓపి వార్డు, కాన్పుల వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీలు రెగ్యులర్‌గా వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు ప్రత్యేక అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకున్న తల్లులకు నేరుగా 102 వాహనం సాయంతో ఇంటి వద్ద చేర్చే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ఆరోగ్యకరంగా మెరుగుపరచాలని సమావేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు షఫీయా, కృష్ణారెడ్డి, శాంత కుమారి,తదితరులు ఉన్నారు.

రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,టిడిపి నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ సూచించారు. సోమవారం మండలంలోని మండిగిరి గ్రామపంచాయతీలో తాసిల్దార్ శివరాముడు నేతృత్వంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రజలకు రెవిన్యూ సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించుకోవాలన్నారు. రెవెన్యూ వ్యాల్యూ రోజురోజుకు పెరుగుతున్నందున అదే తరహాలో రెవెన్యూ సమస్యలు అధికమవుతున్నాయని ప్రభుత్వం పరిగణించి పరిష్కరించుకునేందుకు రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు.కూటమి ప్రభుత్వం సమస్యలు లేని పాలనను ప్రజలకు అందించేందుకు సంసిద్ధంగా ఉందని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఎల్పిఓ నూర్జహాన్,బిజెపి నాయకులు విట్టా రమేష్,బుద్ధారెడ్డి మాజీ ఎంపీపీ మురళి, స్వామి,నగేష్,మహేష్, నాగరాజ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కోతలను వాయిదా వేసుకోవాలి

విశాలాంధ్ర - సి.బెళగల్ : మండల కేంద్రంతో పాటుమండల పరిధిలోని రైతులు పొగాకు మరియు వరి పంట కోతలను నిలుపుదల చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ అన్నారు. సోమవారం వ్యవసాయ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ నుండి భారీ వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో ఈ అల్పపీడన ప్రభావం వలన వర్షాలు భారీగా వర్షాలు కురుస్తాయని చెప్పడంతో రైతులు వరి కోతలు మరియు పొగాకు కోతలను తుఫాన్ తగ్గేంతవరకు వాయిదా వేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి జి.మల్లేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి వెంట వ్యవసాయ సిబ్బంది ఆసిఫ్ భాష మరియు రైతులు గోవిందు ,వెంకటేష్, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఇళ్లు మంజూరు కొరకు దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - చిప్పగిరి : రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చేందుకు కొత్త ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఇందుకుగాను ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మండల హౌసింగ్ ఇన్చార్జి ఏ ఈ భవ్య తెలిపారు.సోమవారం చిప్పగిరి గ్రామ సచివాలయం నందు పాత్రికేయుల సమావేశంను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండల కేంద్రమైన చిప్పగిరి గ్రామంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల నందు కొత్త ఇండ్లు మంజూరు కొరకు ఆయా గ్రామ సచివాలయాల నందు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కొత్త ఇండ్లు ఆన్ లైన్ దరఖాస్తు కోసం దరఖాస్తుదారులు తీసుకురావాల్సిన పత్రాలు భార్య భర్తల ఆధార్ కార్డులు, బ్యాంకు అకౌంటు పుస్తకాలు, పాతది, కొత్తది, రెండు రేషన్ కార్డులు, ఇంటి స్థలం పట్టా, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు, దరఖాస్తుదారుని కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ పత్రము వీటన్నిటితోపాటు కొత్త ఇంటి మంజూరు పత్రంతో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ కు అందజేసి ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్ పాల్గొన్నారు.

10 లీటర్లు నాటు సారా పట్టివేత

విశాలాంధ్ర - ప్యాపిలి : తుగ్గలి మండలం రోల్లపాడు గ్రామానికి చెందిన.గోరం. అంజి నాయక్ ద్విచక్ర వాహనంపై నాటు సారా తరలిస్తుండగా వ్యవసాయ మార్కెట్ దగ్గర ఎస్సై మధుసూదన్, సిబ్బంది ఏఎస్సైలు శీను, మురళి, సుబ్బారెడ్డి దాడి చేసి 10 లీటర్లు నాటు సారా, చక్రవాహనం ద్విచక్ర వాహనం ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

11న బండలాగుడు పోటీలు

విశాలాంధ్ర - చాగలమర్రి : చాగలమర్రి గ్రామంలోని సత్యమ్మతల్లి దేవాలయం ప్రారంభాన్ని పురస్కరిం చుకొని 11న ఒంటెద్దుబండి బండలాగుడు పోటీలు నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు శ్రీరాముడు, శేఖర్, చంటి పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన ఎద్దులకు మొదటి బహుమతి రూ.10,016, రెండో బహుమతి రూ.8,016, మూడో బహుమతి రూ.6,016, నాల్గో బహుమతి రూ.4,016, ఐదో బహుమతి రూ.2,016, ఆరో బహుమతి రూ.1,016 నగదు అందజేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు రూ.300 చెల్లించి పాల్గొనాలని అన్నారు. సత్యమ్మతల్లి దేవాలయం ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఇంటింటా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల కేంద్రంలోని మూడు 3,4 వైద్య ఆరోగ్య ఉప కేంద్రాల పరిధిలో జరుగుతున్నటువంటి వ్యాధి నిర్ధారణ పరీక్షల కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి కాంతారావు నాయక్ మరియు సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి సోమవారం తనిఖీ చేశారు. క్యాన్సర్ మరియు బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించేందుకు వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మోడల్ అధికారి పేర్కొన్నారు. 18 సంవత్సరములు దాటిన వారందరికీ బీపీ,షుగరు హిమోగ్లోబిన్ పరీక్షలు 30 సంవత్సరముల దాటిన వారందరికీ నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ గురించి వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చేస్తున్న వ్యాధినిర్ధాన సర్వే ను తనిఖీ చేశారు. బి.పి, షుగరు నిర్ధారణ అయిన వారందరికీ ప్రాథమిక ఆరోగ్య వైద్య అధికారి ద్వారా ఉచితంగా వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. ఎమ్. ఎల్ టీ పి వసంత ఆరోగ్య సిబ్బంది లక్ష్మీదేవి అజిని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండల కేంద్రమైన కొలిమిగుండ్లకు చెందిన రిటైర్డ్ ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగి అందె వెంకట సుబ్బన్న అలియాస్ సుబ్బారెడ్డి(63) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బనగానపల్లి ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా సుదీర్ఘకాలంగా పని చేసిన వెంకట సుబ్బన్న తర్వాత పదోన్నతి పొంది అదే డిపోలో ఏడీసీగా విధులు నిర్వహిస్తూ రెండు సంవత్సరాల కిందట పదవీ విరమణ చేశారు. ఇంటిలో మంచం పై పడుకొని ఉన్న సమయంలో గుండెపోటు రావడంతో అక్కడికక్కడే ఆయన మృతి చెందారు. డ్రైవర్ సుబ్బారెడ్డిగాఆయన అందరికీ సుపరిచితులుగా ఉన్నారు.

రెండు రూపాయలు బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : కిలో రెండు రూపాయలు బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని బనగానపల్లె నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాలు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు యూపీఐ మాజీ చైర్ పర్సన్,రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలన్న, సత్యం, బాలయ్య, ఓబులేసు, శ్రీను, మల్లి కార్జున, రమేష్, కుమార్, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు..

నంద్యాల ఐఎంఏ వైద్యుల ముందస్తు క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఐఎంఏ, నంద్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కార్మెల్ చర్చిలో ఆదివారం రాత్రి ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు అధ్యక్షతన నిర్వాహక కమిటీ సభ్యులు వైద్యులు రాజశేఖర్, ఫ్రాంక్ మోహన్, కిషోర్, సచిన్ సుమంత్, రూఫస్ నిర్వహణలో జరిగిన ఈ ఉత్సవాలకు హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ చిన్న బాబు ముఖ్య వక్తగా, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, పాస్టర్ పాల్ వీరాంజనేయులు అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకలలో డాక్టర్ సచిన్ సుమంత్, డాక్టర్ కిషోర్ బృందం కీబోర్డ్‌పై కిరణ్ అందించిన సంగీత సహకా రంతో ఆలపించిన క్రిస్మస్ కరోల్స్ పాటలు ఆహుతులను అలరిం చాయి. డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ ఐఎంఏ నంద్యాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిందని,సంక్రాంతి సంబరాలు, రంజాన్ ఇఫ్తార్, క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం ఐకమత్యానికి దోహదం చేస్తుందన్నారు. డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ రాజశేఖర్,డాక్టర్ సహదేవుడు,డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ జఫరుల్లా ప్రసంగించారు.

నేడు పొట్టిపాడులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - కోవెలకుంట్ల : మండల పరిధిలోని పొట్టిపాడు గ్రామంలో మంగళవారం ఉదయం తొమ్మిది నుండి సాయంత్రం 5 వరకు రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు వీఆర్వో లక్ష్మయ్య తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోవెలకుంట్ల మాజీ సొసైటీ అధ్యక్షులు గువ్వల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ పవన్ కుమార్ రెడ్డి పాల్గొంటారు. రైతుల సమస్యలు పరిష్కార కృషి చేస్తారని తెలిపారు. గ్రామంలోని రైతులు ఏమైనా సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విచారణ జరిపి న్యాయం చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని 70 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలిచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో చట్ట ప్రకారం విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, పిజిఆర్ఎస్ ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబుతో పాటు ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

పోషకాలకు నిలయం ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రతి మనిషికి కావలసిన పౌష్టిక పోషకాలు ప్రకృతి వ్యవసాయంలో పండించిన ధాన్యం కూరగాయలలో మాత్రమే లభిస్తాయని ప్రకృతి వ్యవసాయ ఎం సి ఆర్ పి లు బాలస్వామి, శివశంకర్ లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో ప్రకృతి వ్యవసాయంలో పండించిన ధాన్యపు గింజ లను, కూరగాయలు ,ఆకుకూరల స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు అధికారులకు వాటిని అందజేశారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంలో పండించిన వాటి గురించి వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో పండించే ధాన్యాన్ని ఆకుకూరలకు కూరగాయలకును ఎలాంటి క్రిమిసంహారక మందులను వాడకుండా పండించడం జరుగుతుందన్నారు. వీటి వాడకం వల్ల బిపి షుగర్ జబ్బులు రాకుండా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తిని చూపాలని అన్నారు. నరసాపురం చందలూరు యూనిట్లకు చెందిన పలువురు ఐ సి ఆర్ పి లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాల సొసైటీ ఎన్నికలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సోమవారం జరిగిన పాల సొసైటీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. వైసిపి టిడిపి మద్దతు దారులు ఇరుపార్టీలకు చెందిన ఇద్దరు వ్యక్తులు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో గ్రామ స్థాయిలో పాల సొసైటీ ప్రెసిడెంట్ మరియు డైరెక్టర్‌ల ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు విజయ డైరీ ఎన్నికల అధికారి కైప ప్రదీప్ కుమార్ రెడ్డి రెడ్డి తెలిపారు. గురుజాల తిమ్మారెడ్డి, రాంమోహన్ రెడ్డిలు డైరెక్టర్ లుగా ప్రెసిడెంట్ గా ఎస్ వెంకట మోహన్ రెడ్డి లు మాత్రమే నామినేషన్ దాఖలు చేశారని ఎన్నికల అధికారి కైపా ప్రదీప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శిరివెళ్ల పోలీసులు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకొకుండా బందోబస్తు చర్యలు తీసుకున్నారు.టిడిపి నాయకులు శేష ఓబుల రెడ్డి,మాజి సర్పంచ్ శకుంతలమ్మ, ఓబుల కొండా రెడ్డి,బూసిరెడ్డి,వైసిపి నాయకులు వంకదార పెద్ద సుబ్బ సత్యనారాయణ,డి గురప్ప, ఇతర ప్రముఖులు గ్రామ పెద్దలు పాల సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శకుంతలమ్మ మరియు ఇతర టిడిపి నాయకులు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి సహకారంతో పాల సొసైటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని అన్నారు.

రక్తదానం చేద్దాం ప్రాణదాతలవుదాం

విశాలాంధ్ర - కర్నూల్ ఎడ్యుకేషన్ : స్థానిక సిల్వర్ జూబ్లీ కళాశాల నందు, సోమవారం కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో "రక్తదానం "పై అవగాహన సదస్సును ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కర్నూలు వారి సహకారంతో కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డా.జి.ఎల్లా క్రిష్ణ విశ్వ రక్తదానంపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా వి.వి.యస్ కుమార్ అధ్యక్షత వహించి రక్తదానం చేయడం ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.వి. ఆర్. సాయి గోపాల్ ముఖ్య అతిథిగా విచ్చేసి రక్తదానం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ప్రాణదాతలు కావొచ్చని తలిపారు. ఈ అవగాహన సదస్సుకు ప్రధాన వక్తగా డా? జి. రామచంద్ర రావు, యెడినల్ అధికారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి, కర్నూలు వ్యవరించారు. ఆయన మాట్లాడుతూ 'ప్రతి ఒక్కరు కనీసం 45 కిలోల బరువు మరియు 18 సం నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయుటకు అర్హులని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్భయంగా రక్తదానం చేయవచ్చని, రక్తదానం చేయడం వలన మనిషి శరీరంలో కొత్తగా రక్త కణాలు ఏర్పడి ఆరోగ్యవంతులు -లైతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ (ప్రిన్సిపాల్ డా? ఉబిలర్. ప్రసాద్ రెడ్డి పాల్గొని తను కూడా ఎన్నో సార్లు రక్తదానం చేశానని తెలిపారు. ఇందులో కళాశాల అధ్యాపకులు మరియు విద్యార్థులందరూ పాల్గొన్నారు. అలాగే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కర్నూలు కోఆర్డినేమెర్ రమేష్, రూపా మరియు వారి సిబ్బంది కూడా ఇందులో పాల్గొన్నారు.

కల్వర్టుకు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం ముందు జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకుల చొరవతో కల్వర్టు నిర్మాణానికి వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ చంద్రశేఖర రెడ్డి, నాయకులు ముక్కరన్న, అర్లప్ప, అనిల్, వార్డు సభ్యులు ప్రసాద్, జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి సోమవారం భూమి పూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యువరాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనందరాజు, నాయకులు రాజు,ఏసన్న, కుమార్, కొరవ సుందరం తదితరులు పాల్గొన్నారు.